

# మహిళల సమున్నత అభివృద్ధే టీడీపీ లక్ష్యం

**పొదిలి-నవభూమి :**మహిళల సమున్నత అభివృద్ధే టీడీపీ లక్ష్యమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంతో పాటు, మండలం, కొనకనమిట్ల మండలాల వెలుగు సిబ్బంధి, వీవోఏలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదిలి, కొనకనమిట్ల మండలాల్లో దాదాపు రూ.2వేల800 గ్రూపులు ఉన్నాయని, ఈగ్రూపుల్లో వారి కి రూ.50కోట్ల వరకు ప్రభుత్వం రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈరుణాలతో వెలుగు సిబ్బంది, వీవోఏలు, గ్రామ పార్టీ నాయకులు సమిష్టిగా కృషి చేసి డ్వాక్రాగ్రూపులను అభివృద్ధి చేయాలన్నారు. కొనకనమిట్ల మండలంలో 3వేల ఎకరా ల్లో రూ.1500కోట్లతో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఏటా రైతులకు ఎకరాకు రూ.30వేల రూపాయలు, అసైన్‌మెంట్ భూములకు ఎకరాకు రూ.15వేల వరకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఇటువంటి ఇండస్ట్రీని మండలంలో ఏర్పాటు చేసి నిరుద్యోగులకు భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపా రు. అనంతరం ఎమ్మెల్యే కందులను వెలు గు సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వెలుగు సిబ్బంధి, వీవోఏలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో స్టార్ అవార్డు అందుకున్న మేదినరావు విద్యార్థిని రమ్యశ్రీ



**దెందులూరు జూన్ 9నవభూమి :**పదో తరగతి పరీక్షల్లో దెందులూరు మండలంలో మేదిని రావు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని రమ్యశ్రీ కి ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లా కలెక్టర్ సెల్వి చేతుల మీదుగ 20 వేల రూపాయల నగదు బహుమతి అవార్డును చైతన్యశ్రీ అందుకున్నారు ఈ సందర్భంగా పలువురు చైతన్యశ్రీ అభినందించారు.

# పదో తరగతి పరీక్షల్లో స్టార్ అవార్డు అందుకున్న దెందులూరు విద్యార్థి బీద రోహిత్ కూమార్



**దెందులూరు జూన్ 9నవభూమి :**పదో తరగతి పరీక్షల్లో దెందులూరు మండలంలో కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన కొవ్వలి విద్యార్థి బీద రోహిత్ కూమార్ ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లా కలెక్టర్ సెల్వి చేతుల మీదుగ 20 వేల రూపాయల నగదు బహుమతి అవార్డును చైతన్యశ్రీ అందుకున్నారు ఈ సందర్భంగా పలువురు రోహిత్ నుఅభినందించారు.

# పదో తరగతి పరీక్షల్లో స్టార్ అవార్డు అందుకున్న గంగన గూడెం రామ్ నారాయణ హై స్కూల్ విద్యార్థిని సుస్మిత



**దెందులూరు జూన్ 9నవభూమి :**పదో తరగతి పరీక్షల్లో దెందులూరు మండలంలో గంగన్నగూడెం రామ్ నారాయణ హై స్కూల్ పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన గంగన్నగూడెం విద్యార్థిని విద్యార్థిని సుస్మిత ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లా కలెక్టర్ సెల్వి చేతుల మీదుగ 20 వేల రూపాయల నగదు బహుమతి అవార్డును సుస్మిత అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నుఅభినందించారు.

# పదో తరగతి పరీక్షల్లో స్టార్ అవార్డు అందుకున్న గోపన్న పాలెం జిల్లా పరిషత్ ఉన్నత హై స్కూల్ విద్యార్థిని తేజస్విని



**దెందులూరు జూన్ 9నవభూమి :**పదో తరగతి పరీక్షల్లో దెందులూరు మండలంలో ీపన్న పాలెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన గోపన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తేజస్వినేని ఆంధ్ర ప్దేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లా కలెక్టర్ సెల్వి చేతుల మీదుగా 20 వేల రూపాయల నగదు బహుమతి అవార్డును అందజేసి మెడలను అందిచారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు తేజస్విని అభినందించారు.

# మన పూర్వీకులు అందించిన పురాతనమైన యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది

### కలెక్టర్ మహేష్ కుమార్




**అమలాపురం. జూన్ 9. (నవభూమి ప్రతినిధి):**మన పూర్వీకులు అందించిన పురాతనమైన యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఆరోగ్యకర జీవన విధానా నికి యోగ దోహదపడు తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. ఈనెల 21వ తేదీ 11వ అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని పుర స్కరించుకొని జిల్లాస్థాయిలో స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన వరకు యోగాపై అవగాహన ర్యాలీని సోమ వారం స్థానిక కలెక్టరేట్ వద్ద నుండి జిల్లా కలె క్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన పురాతనమైన యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సమాజం లోని ప్రతి ఒక్కరు వయస్సుతో సంబంధ%శీ% లేకుం డా జీవన శైలిలో భాగంగా రోజువారీగా యోగాసనా లు ఆచరించి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంది ఆరో గ్యకర సమాజ స్థాపన దిశగా పయనించాలని సూ చించారు. రాష్ట్ర ప్రభుత్వం భారతీయ వారసత్వ సంపద యోగాను ప్రతి ఒక్కరూ ఆచరించేందుకు ఈ త్సవాలను నిర్వహిస్తోందని, ఈ యొక్క అవగాహన కార్యక్రమాలను సద్వి నియోగం చేసుకుని యోగ అభ్యసన ద్వారా మెరుగైన జీవనాన్ని గడపాలని సూచించారు. ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్స వం లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్డీవో కె మాధవి మాట్లాడుతూ యోగా చరణతో దేహదారుఢ్యం తో పాటుగా మానసిక ఆరోగ్యం సొంతమవు తుందన్నారు. ప్రజలకు యోగాను చేరు చేసేందుకే యోగాంధ్ర కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. యోగాపై విస్తృత అవగాహన పెంపొందించి ప్రజల్లోనికి తీసుకువెళ్లాలన్నారు ప్రజలు కూడా తమ జీవన శైలిలో యోగాను భాగంగా చేసుకుని జీవితాంతం అభ్యసిస్తూ మెరుగైన జీవనాన్ని గడపాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక మం డల తాసిల్దార్ అశోక్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబ్జి రాజు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఆయుష్, వైద్య బ్రహ్మ కుమారిస్, ఓం శాంతి మహిళలు . పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా జీవనాడి ఆర్‌డిటి సంస్థ

◆ మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య◆ ఆర్డిటి పరిరక్షణ పాదయాత్రకు మద్దతు తెలిపిన సిపిఐ నాయకులు





**అనంతపురం జూన్ 09 నవభూమి బ్యూరో :**అనంతపురం జిల్లా వరప్రదాయని, పేదల బతుకుల్లో వెలుగులు నింపుతున్న ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తలారి రంగయ్య చేపట్టిన ఆర్డిటి పరిరక్షణ పాదయాత్రకు సిపిఐ ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. తలారి రంగయ్య చేపట్టిన పాదయాత్ర 6వ రోజు కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామం నుంచి ప్రారంభమైంది.ఈ సందర్భంగా లక్ష్మంపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఆర్డిటి పరిరక్షణ పాదయాత్రలో తలారి రంగయ్య, మాదినేని ఉమామహేశ్వర నాయుడు పాదయాత్రలో పాల్గొన్నారు.సిపిఐ ఏఐఎస్ఎఫ్ నాయకులు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు.అనంతపురం జిల్లా అభివృద్ధిలో ఆర్డిటి సంస్థభాగస్వామ్యం ఉందని, జిల్లా ప్రజానీకానికి నిస్వార్థమైన సేవలు అందించిందని.. అలాంటి ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సిపిఐ నాయకులు మండిపడ్డారు .ఆర్డిటిసంస్థ పరిరక్షణకై తలారి రంగయ్య పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని, ఈ ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న తలారి రంగయ్యకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని సిపిఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ అనంతపురం ఉమ్మడి జిల్లా కు జీవనాడి లాంటిదని ప్రభుత్వాలతో సమాంతరంగా అనంతపూర్ జిల్లాలో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఏకైక సంస్థ ఆర్డిటి అని అన్నారు. 1969 సంవత్సరంలో ఆర్డిటి వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కరువు జిల్లాలో ఆర్డిటి సంస్థను ఏర్పాటుచేసి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి గోపాల్, సహాయ కార్యదర్శి బి నరసింహులు, జిల్లా సిపిఐ కౌన్సిల్ సభ్యులు మహదేవ, శెట్టూరు మండల కార్యదర్శి జయరాములు, కళ్యాణదుర్గం సిపిఐ కార్యదర్శి ఆంజనేయులు, గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగరాజు నాయక్, కళ్యాణదుర్గం సిపిఐ పట్టణ కార్యదర్శి ఓంకార్, తమ సహాయ కార్యదర్శి బుడెన్, కంబదూరు మండల సహాయ కార్యదర్శి మురళి, వ్యవసాయ సంఘం కార్యదర్శి బి రవి, నాగరాజు చిక్కన్న మారెన్న లక్ష్మన్న పండు యుగంధర్ చరణ్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు..

### ప్రతి ఒక్కరూ కష్టపడి చదవండి

# అత్యున్నత శిఖరాలకు చేరుకోండి

◆ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని విద్యార్థులకు సూచించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంతపురం జూన్ 09 నవభూమి :**ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు.సత్యసాయి జిల్లా విద్యా శాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలోఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 - 2025 విద్య సంవత్సరం లో నిర్వహించిన 10 వ తరగతి,ఇంటర్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన సత్యసాయిజిల్లా విద్యార్థుల కు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన సైనింగ్ స్టార్స్ - 2025 అవార్డులు పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. తల్లిదండ్రుల కలలను పిల్లలు నిజం చేయాలని కోరారు. కలలు కనాలని ఆ కళలు సాకారం చేసుకోవాలని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ ఇచ్చిన పిలుపును నిజం చేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో విద్యలో అత్యంత ప్రతిభావంతుల విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సైనింగ్ స్టార్స్ అవార్డును అందజేస్తునట్లు తెలిపారు. పదవ తరగతి ,ఇంటర్ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలలో తల్లికి వందనం పేరుతో చదువుకునే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో 15000 రూపాయలు డబ్బులు చెల్లించనున్నట్లు తెలిపారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని తల్లిదండ్రులను విద్యార్థులను కోరారు. జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కోరుకున్న కోర్సుల్లో బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. తల్లిదండ్రుల ఆశలను విద్యార్థులు సాధించినప్పుడే వారి జీవితానికి సార్థకత ఉంటుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు విద్యలో మంచి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాలుగా మౌలిక వసతులు కల్పించి వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరం అన్నారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది విద్య ఒకటే అని పేర్కొన్నారు. కష్టపడి పని చేస్తే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అందుకు ఉదాహరణ ఒక పేపర్ బాయ్ అబ్దుల్ కలాం భారత శాస్త్రవేత్తగా రాష్ట్రపతిగా , ఓ టీ అమ్మే వ్యక్తి నరేంద్ర మోడీ మూడుసార్లు దేశ ప్రధాని కాగలిగాడు అంటే కష్టపడి ఎదిగారని పేర్కొన్నారు. విద్యార్థులు మానవతా విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే టీనేజ్ వయసులో మొబైల్ వాడకాన్ని బాగా తగ్గించుకోవాలని హితవు పలికారు. ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ కిష్టప్ప అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజ్ ,ఆర్ ఐ ఒ సయ్యద్ మౌల , విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రసంగించారు. అనంతరం ఇంటర్ పదవ తరగతి విద్యార్థులకు ప్రశంస పత్రాలు 20 వేల రూపాయల నగదు మెమొంటోను ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ మాజీ మంత్రి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి జిల్లా కలెక్టర్ చేతన్ మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సహా పంక్తి భోజనం చేశారు.

# యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం








**బాపట్ల - నవభూమి :** వికసిత్ భారత్ లక్ష్యంతో యోగాంధ్ర దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భావన్నారాయణ స్వామి దేవాలయం ఎదురుగా రథం బజారులో యోగాంధ్ర శిక్షణా కార్యక్రమం సోమవారం జరిగింది. కల్చరల్ ఆర్టిస్ట్ యూత్ గ్రూప్ అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ, జిల్లా అధికారులు, పట్టణ ప్రముఖులు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేశారు. కేర్ నాచురోపతి వైద్య కళాశాల విద్యార్థుల విన్యాసాలు, యోగా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యోగాసనాలలో జాతీయ అవార్డు పొందిన జెపంగులూరు మండలం చందలూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.శృతి నిర్వహించిన యోగాసనాల ప్రదర్శన అందరిని అబ్బురపరచడంతో పాటు స్ఫూర్తి నింపాయి. అనంతరం పెద్ద ఎత్తున అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. యోగా ప్రాధాన్యతను వివరిస్తూ మానవహారం నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంగా, సులక్షణంతో సుభిక్షంగా ఉండాలంటే యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర దిశగా ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలోకి వెళ్తున్నట్టుగానే యోగాంధ్రలోనూ విజయాలు సాధించాలన్నారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క అంశాన్ని పరిగణనలోకి తీసుకుని యోగాంధ్ర కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. సాంస్కృతిక రంగాన్ని యోగాలో మిళితం చేసి గొప్పగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దైనందిన జీవితంలో మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందాలంటే యోగాతోనే సాధ్యమన్నారు. యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం, శరీర దృఢత్వం, మానసిక ఆనందాన్ని పొందవచ్చన్నారు. విశాఖపట్నంలో నిర్వహించే చారిత్రాత్మక కార్యక్రమంలో భాగంగానే ఈనెల 21వ తేదీన సూర్యలంక బీచ్ లో ఐదు వేల మందితో యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఘనంగా నిర్వహించడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. మనిషి జీవితం చాలా అందమైనది, యోగాతో మంచి ఆరోగ్యానికి పునాది వేసుకోవాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. యోగా అంటే మన పూర్వీకులు కనిపెట్టిన ఒక గొప్ప ఆరోగ్య సూత్రమే, ఇప్పుడు దేశ సరిహద్దులు దాటి ఇతర దేశాలలోనూ యోగాను పాటిస్తున్నారని చెప్పారు. ప్రతిరోజు ఒక గంట ఇష్టంగా యోగా చేస్తే రక్త ప్రసరణ, గుండె, ఊపిరితిత్తుల పనితీరు, మరింత మెరుగు పడతాయన్నారు. 2047వ సంవత్సరానికి ఆరోగ్యకరం, సంపన్నమైన, సంతోషకర రాష్ట్రంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. యోగా ఒక మతానికి చెందినది కాదు, పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి, సంపదగా అభివర్ణించారు. ఈ నెల 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం గిన్నిస్ బుక్ లో నమోదయ్యే స్థాయిలో విశాఖపట్నంలో ఐదు లక్షల మందితో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఇందు కొరకు సూర్యలంక బీచ్ వద్ద అయిదు వేల మందితో యోగసనాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఏకాగ్రతతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ట్రైనర్ శైలజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోమందికి చేయూత

### దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత



**దెందులూరు జూన్ 9 నవభూమి :**దేశంలో అందరి ముఖ్యమంత్రులు కెల్లా అత్యంత పనివంతుడు శక్తివంతుడు నిత్యం ప్రజల అభివృద్ధి సంక్షేమానికి పనిచేస్తున్నది టిడిపి అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాత్రమేనని ఆయన చేస్తున్న సంక్షేమం అభివృద్ధి దేశంలో మరెవ్వరూ చేయలేరని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత అన్నారు. సోమవారం దెందులూరు నియోజకవర్గ కార్యాలయంలో వివధ గ్రామాల నుండి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశాలతో పలువురికి దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి బొడ్డేటి మోహన్ బాబు, ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, నున్న లక్ష్మణ్, పెదవేగి మండలం టిడిపి మండల అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్, తాత సత్యనారాయణ కొవ్వలి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాతి చిన్నారావు, టిడిపి సీనియర్ నేత కసుకుర్తి రామకృష్ణ టిడిపి నేతలతో కలిసి పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వేగివాడ గ్రామానికి చెందిన కొనకళ్ల శివమణి గౌడ్, ఉండ్రాజవరం యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్.

# శ్రీ విద్యాలయ విద్యార్థులకు బహుమతులు అందజేసిన మంత్రి జిల్లా కలెక్టర్





**దెందులూరు జూన్ 9 నవభూమి :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన "షైనింగ్ స్టార్స్ " 2025 లో జరిగిన ఇంటర్, టెన్త్ పబ్లిక్ ఎగ్జామ్స్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం జిల్లా మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి చేతుల మీదుగా మన శ్రీవిద్యాలయ 2025 లో10%ష్ట్ర% టాపర్ (589/600) బాలిన రామ్ చరణ్ సంజయ్ కి మెడల్, సర్టిఫికెట్ 20000/- నగదు ప్రతిభా పురస్కారం ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లా కలెక్టర్ సెల్వి వారి చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా గుండుగోలను శ్రీ విద్యాలయానికి చెందిన విద్యార్థి బాలిన రామ్ చరణ్ సంజయ్ తో బహుమతులు పొందిన పలువురు విద్యార్థులకు గుండుగోలు గ్రామస్తులు శ్రీవిద్యాలయ ఉపాధ్యాయుల అభినందనలు తెలిపారు.

# ప్రతిభ పురస్కారం ఎంపిక అయిన పెద్దపంజాణి మండల విద్యార్థి శ్వేత

**పెద్దపంజాణి నవభూమి:న్యూస్ జూన్ 10 :**10,ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ఫలితాల విద్యార్థులకు అవార్డులు ఇవ్వనున్న రాష్ట్ర ప్రభుత్వం.'షైనింగ్ స్టార్స్' పేరుతో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల నుండి అవార్డులకు ఎంపిక.రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం రోజు జిల్లా కలెక్టర్, జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానోత్సవం.2024-25 విద్యా సంవత్సరానికి పది, ఇంటర్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు 'షైనింగ్ స్టార్స్' అవార్డులు ఇచ్చేందుకు మార్గదర్శకాలు విడుదల చేస్తూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది.వివరాల్లోకి వెళితే పెద్దపంజాణి మండలానికి చెందిన అచ్చం గారి రామకృష్ణ కుమార్తె అర్చన ఎంపిక ఇవ్వడం జరిగిందిపెద్దపంజాణి మండలంలోని అప్పనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అచ్చన్న గారి రామకృష్ణ కుమార్తె అచ్చన్న గారు శ్వేత ఇంటర్మీడియట్ బైపీసీ లో 1000 మార్కులు గాను 987 సాధించడంతో తిరుపతి మహతి ఆడిటోరియంలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ పురస్కారం గౌరవ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ చేతులు మీదుగా ప్రభుత్వం ప్రకటించిన 20,000/- నగదు తో పాటు పురస్కారంతో పాటు అవార్డులు డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, అమరావతి వారు ఎంపిక చేసి. అవార్డులో 20,000 నగదు బహుమతి, మెడల్, అప్రిషియేషన్ సర్టిఫికెట్ ఇచ్చినారు.



నవభూమి
www.navabhoomi.in
9 | విజయవాడ
మంగళవారం
10,జూన్,2025



## రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి

**కోవెలకుంట్ల- నవభూమి :**రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కోవెలకుంట్లలోని కుందూ నది పక్కనే ఉన్న ఎన్‌హెచ్ 167కేలో నంద్యాల నుంచి కర్నూలు, కడప జిల్లాల సరిహద్దు సెక్షన్ వర్క్ షేస్ట్‌షోల్డరుతో కూడిన రెండు వరసల రహదారి నిర్మాణానికి మంత్రి బీసీ ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుంటే వైసీపీ నాయకులు విమర్శించడం తగదన్నారు. గత వైసీపీ హయాంలో రాష్ట్రం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ఈనెల 14వ తేదీ లోపు డబ్బులు జమ చేస్తారన్నారు. జూన్‌నెలలోనే రైతు భరోసా పథకం అమలు చేస్తారని, ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేసి తీరుతుందన్నారు. ఎన్‌హెచ్ 167కే హైవే పనులు 24 నెలల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నంద్యాల జిల్లా వాసులు బెంగుళూరు వెళ్లడానికి ఈ నేషనల్ హైవే రహదారి ఎంతో వీలుగా ఉంటుందన్నారు. ఈ రహదారితో కడప, నంద్యాల జిల్లావాసుల జీవనాధారం మెరుగుపడుతుందని, రెండు జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతాయన్నారు.

## అర్జీలను వేగవంతంగా విచారించి చట్టపరిధిలో నిర్ణిత గడువులోగా పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి







**బాపట్ల-నవభూమి :**అర్జీలను వేగవంతంగా విచారించి చట్ట పరిధిలో నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజల చట్టపరమైన సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం నిర్వహించే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జూన్ 9న సోమవారం నాడు స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి నిర్వహించారు. కుటుంబ సమస్యలు, అత్తారింటి వేధింపులు, ఆర్థిక మోసాలు, భూవివాదాలు ఇతర పలు రకాల సమస్యలను చెప్పుకోవడానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి అర్జీ దారులు విచ్చేసినారు. ఎస్పీ ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి అర్జీలను వేగవంతంగా విచారించి చట్ట పరిధిలో నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులకు తెలిపారు. అర్జీల పై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ ప్రజలకు భరోసా కల్పించారు. ఈ రోజు ఎస్పీ నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి మొత్తం 36 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసులు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాపై అవగాహన ర్యాలీ

### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**మాడుగుల జూన్ 10 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో యోగా పై సోమవారం ఎంపిడిఓ కె.అప్పారావు ఆధ్వర్యం లో యోగా పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.మాడుగుల జంక్షన్ లో మొదలైన ర్యాలీ గాంధీ పార్క్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ కె.అప్పారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మాస్టర్ ట్రైనీలు యోగా పై గ్రామాల్లో శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం ఎంపీపీ వెంకట రాజారాం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సాదన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఎడ్ల కళావతి,ప్రభుత్వ అధికారులు,స్థానిక నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామానాయుడు పల్లి గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం

**మర్రిపాడు (నవభూమి ):**ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో మర్రిపాడు మండలంలోనీ రామానాయుడు పల్లి గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.భారత వరి పరిశోధనా సంస్థ లో ప్రధాన వైజ్ఞానికుడిగా పని చేస్తున్న డాక్టర్ డి వి కె నాగేశ్వర రావు గారు గ్రామస్థాయి అగ్రో జియో ఇన్ఫర్ మేటిక్స్ వ్యవస్థ తాలూకా అవసరం గురించి ప్రస్తావిస్తూ అలాంటి వ్యవస్థను ఎలా తయారు చెయ్యవచ్చో వివరించారు. అలాగే మీ మట్టిని మీరే కాపాడుకోండి " అనే నినాదాన్ని ముందుకి తెస్తూ గ్రామస్థాయి లో డిజిటల్ సాయిల్ మ్యాప్స్ ఎలా తయారు చేయవచ్చో సోదాహరణంగా వివరించారు . వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ మధుసూదన్ వరి సాగులో నూతన రకాలు నూతన రకాలు మరియు మేలైన యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు. మత్స్య శాస్త్రవేత్త హరి చెరువుల్లో చేపలు పెంపకం పై వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలైనా జీలుగులు జనుములు, పిల్లి పెసర్లు 50 శాతం సబ్సిడీతో అందిస్తున్నామని రైతులు రైతు సేవా కేంద్రంలో వి ఎ ఎ ల ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఎ ఎ మల్లిక రైతులు పాల్గొన్నారు.




# షైనింగ్ స్టార్స్ స్ఫూర్తిదాయకంగా నిలవాలి

◆ విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంచాలి ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ◆ అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకోవాలి ◆ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం, జూన్ 09 నవభూమి బ్యూరో :**తమతో పాటు చదువుతున్న ఇతర విద్యార్థులకు కూడా షైనింగ్ స్టార్స్ స్ఫూర్తిదాయకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని 3వ రోడ్డులో ఉన్న జిఆర్ ఫంక్షన్ హాల్ (గార్డెన్స్) లో విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఇంటర్మీడియట్ కళాశాలలు ఈనెల 2వ తేదీ మొదలు కాగా, పాఠశాలలు ఈనెల 12వ తేదీన మొదలవుతున్న ముందు షైనింగ్ స్టార్స్ కింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరినీ కూడా అధికారికంగా జిల్లా స్థాయిలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సన్మానించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన ప్రకారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాలో ఉన్న ఇతర పిల్లలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు. ఇతర విద్యార్థులలో కూడా చదువు పట్ల ఆసక్తిని పెంచాలన్నారు. జిల్లాలో చాలామంది పిల్లలు పెద్దపెద్ద సాధనలు చేశారని, స్టేట్ టాపర్స్ ఉన్నారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో జరిగే పరీక్షలలో కూడా జిల్లా నుంచి 4, 5వ ర్యాంకులను తీసుకురావడం జరిగిందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ఉపయోగించుకున్నారని, తల్లిదండ్రులు లేకుండా ఎన్నో కష్టాలు ఎదుర్కొని సాధనలో చేయాలని పలువురు దృక్పథంతో విద్యార్థులు ఉన్నారని, పరీక్షలలో మంచి మార్కులను తెచ్చుకొని షైనింగ్ స్టార్స్ గా నిలిచారన్నారు. ఇంతవరకు చేసిన దానికి ఈరోజు సన్మానిస్తుంటే, రాబోయే రోజుల్లో మీరు ఏం చేస్తారు అనేది కూడా ముఖ్యమని, విద్యార్థులు అంతా వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారని, తల్లిదండ్రులు కూడా మీ పిల్లలు భవిష్యత్తులో ఏం కావాలి అనుకుంటున్నారో ఆ కలలు నిజమవుతాయన్నారు. డ్రీమ్ వాల్ కు సంబంధించి చాలామంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారి, పోలీస్, ఐపీఎస్ అధికారి, కంపెనీకి సీఈవో కావడం లాంటివి పెట్టారని, పిల్లలు వినూత్నంగా వివిధమైన ఆలోచనలను చేయాలన్నారు. వాస్తవికత, సృజనాత్మకత అనేది చాలా ముఖ్యమని, అందరూ ఒకే బాటలో కాకుండా తమ ప్రత్యేకత ఏంటి అనేది ఆలోచించాలన్నారు. గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు సంబంధించి టీచర్లను పెట్టి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఆడపిల్లలు బాగా చదవాలన్నది ఎమ్మెల్యే గారి ఆలోచన అని అన్నారు. మంత్రి నారా లోకేష్ కొత్త ఆలోచనలతో ఉన్నారని, పాఠశాలల రేషనలైజేషన్ ఎక్సర్సైజ్ పూర్తయిందని, బదిలీలు జరుగుతున్నాయని, డీఎస్సీ పరీక్షలను కూడా ప్రభుత్వ మొదలుపెట్టిందని, అనంతపురం జిల్లాలో పరీక్షల జరుగుతున్నాయని, పాఠశాలల్లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో ప్రొడక్టివిటీ, క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ బాగుండాలని చర్యలు తీసుకోవడం జరుగుతోందని, విద్యాశాఖ అధికారులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. షైనింగ్ స్టార్స్ ఇతర పిల్లలకు ఒక దిక్సూచిగా, గైడింగ్ స్టార్స్ గా ఉండాలన్నారు. ఇప్పుడు టెక్నాలజీ మీ చేతిలో ఉందని, సమయం ఎక్కువగా ఉందని, సమయాన్ని ఏం చేయాలో అర్థం కాక ఫోన్ చూడడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఫిజికల్ యాక్టివిటీలు చేయాలని, యోగా చేయాలని, సమయాన్ని దుర్వినియోగం చేసుకోరాదన్నారు. అందరూ దినచర్య, టైం టేబుల్ ఏర్పాటు చేసుకోవాలని, డాక్యుమెంటరీ లను చూస్తే ఐఏఎస్ అవుతారని, సోషల్ మీడియాలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రధానమంత్రిని ఫాలో కావాలని, ప్రతి ఒక్కరూ తమ డైరెక్షన్ సరిదిద్దుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని, ఇందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంతకుముందు ఎప్పుడూ లేనివిధంగా పదవ తరగతి, ఇంటర్ లో మంచి మార్కులు వచ్చిన వారిని గుర్తించి





షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కొంతమంది పిల్లలు తమ తండ్రులు చనిపోయినా తమ మేనమామ, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుకుంటున్నామని తెలపడం పట్ల చాలా బాధ కలుగుతోందని, తమ పిల్లలు కూడా వాళ్ల నాన్న చనిపోయినా కూడా అత్తమామల వల్ల డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని, తండ్రి చనిపోతే చదవడం చాలా కష్టమన్నారు. విద్యార్థులు వెనుకడుగు వేయకుండా బాగా చదువుకుని పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఎవరూ ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదని, అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకొని ముందుకు పోవాలన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ షైనింగ్ స్టార్స్ కింద సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం షైనింగ్ స్టార్స్ కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్ లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందజేసి వారిని సన్మానించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కేఎల్ఎన్.మూర్తి, కురబ సంఘం డైరెక్టర్ కాటమయ్య, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఆయా శాఖల అధికారులు, ఎంఈఓలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆయా శాఖల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎలివేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సమ్మర్ క్యాంప్

# వార్షికోత్సవ వేడుకలలో తాండ్ర












**బాపట్ల-నవభూమి :** ఎలివేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో కోచింగ్ తో పాటు క్రమశిక్షణ కూడా అత్యద్భుతం. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాపట్ల పట్టణంలోని కాపు కళ్యాణ మండపం లో జరిగిన ఎలివేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సమ్మర్ క్యాంప్ వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు దేశ రక్షణ గురించి, రక్షణ రంగంలో యువతకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు గురించి వివరించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, ఈ మధ్య కాలంలో జరిగిన ఆపరేషన్ సింధూర్ యొక్క విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలియ జేసి, కుల మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా సింధూర్ విజయోత్సవ తిరంగా ర్యాలీలు దేశ వ్యాప్తంగా జరుపుకోవటం భారతీయుల ఐక్యతకు నిదర్శనం అని కొనియాడారు. మహిళలు అయినప్పటికీ ఆపరేషన్ సింధూర్ లో కల్నల్ సోఫియా ఖురేషి , వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ లు ప్రదర్శించిన ధైర్య సాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తో పాటు బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీతా సారధి , ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు లను ఎలివేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అధినేత్రి శ్రీమతి ప్రియాంక దుశ్శాలువాల తో ను , పుష్ప గుచ్చాలతోను సన్మానించి మెమెంటో లతో ఘనంగా సత్కరించారు. ఎలివేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ చిన్నారులు దేశ భక్తి పాటలకు నృత్యాలతో అలరించటం విశేషంగా ఆకట్టుకుంది అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర తెలియ జేశారు. స్థాపించిన కొద్ది కాలంలోనే ఎలివేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బాపట్ల పట్టణంలోనే కాకుండా చుట్టు పక్కల ప్రాంతాల్లో కూడా మంచి పేరు పొందటం , విద్యార్థులను ఉత్తములు గా తీర్చి దిద్దటంలో ప్రావీణ్యత పొంది ఉండటం సంతోష దాయకం అని కొనియాడారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు తల్లి తండ్రుల సమక్షంలో మెడల్స్ వేసి, ఉత్తీర్ణత సర్టిఫికెట్లను రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర చేతులమీదగా అందజేశారు. అంతిమంగా అద్భుతమైన క్రమ శిక్షణ తో విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణతో పాటు అన్ని సబ్జెక్ట్ లపై మంచి అవగాహనతో కోచింగ్ ఇస్తున్న ఎలివేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ యాజమాన్యానికి శుభా కాంక్షలు తెలియ జేసి, మరింతగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర ఆకాక్షించారు. ఎలివేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అధినేత్రి ప్రియాంక మాట్లాడుతూ మా ఇన్స్టిట్యూట్ మీద నమ్మకంతో తమ పిల్లలను మా దగ్గరకు కోచింగ్ పంపించి ఇంతగా మా ఎలివేట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను ప్రోత్సహిస్తున్న విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులకు , మా ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మంచి మోటివేషనల్ స్పీచ్ ఇచ్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు కు మరియు బాపట్ల అసోసియేషన్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియ జేశారు.

### ప్రజల సమస్యల పరిష్కారానికి

# వెంటనే చర్యలు తీసుకోవాలి

**బాపట్ల -నవభూమి :**ప్రజల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో పి జి ఆర్ ఎస్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమమునకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల రూపంలో వారి సమస్యలను జిల్లా రెవెన్యూ అధికారిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 135 అర్జీలు నమోదయ్యాయి. పి జి ఆర్ ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి అధికారులకు సూచించారు. ఏప్రిల్ 1న పి4 కార్యక్రమంలో భాగంగా చిన్నగంజాం మండలం, కొత్తగొల్లపాలెం కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు విచ్చేసిన సందర్భంలో అక్కడ 5 కుటుంబాలు అడిగిన గ్యాస్ కనెక్షన్ల కు సంబంధించి నేడు పి జి ఆర్ ఎస్ హాల్లో బాపట్ల, ఎల్ పి జి అసోసియేషన్ ద్వారా ఆ 5 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు, గ్యాస్ స్టవ్ లు, రెగ్యులేటర్ మరియు సిలిండర్ లను జిల్లా రెవెన్యూ అధికారి అందజేశారు. జిల్లాలో రెవెన్యూ శాఖలో పెండింగ్ ఉన్న కోర్టు కేసులకు వెంటనే కౌంటర్లు దాఖలు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి వీక్షణ సమావేశం ద్వారా రెవెన్యూ డివిజన్ అధికారులకు మరియు తహసిల్దార్ లకు సూచించారు. కేసులకు కోర్టు తీర్పు వెలుబడిన వెంటనే వాటిని అమలు చేయాలని ఆయన తెలిపారు. 2023- 2024 సంవత్సరంనకు సంబంధించిన కోర్టు కేసుల్లో కౌంటర్ వేయని వాటికి 3 నెలల్లోపు కౌంటర్ దాఖలు చేయాలన్నారు. కౌంటల్ విషయంలో శ్రద్ధ వహించాలని అన్నారు. కౌంటర్లు సకాలంలో వేయని ఎడల వారిపై ఆలస్య రుసుమును కోర్టులు వసూలు చేస్తున్నాయని ఆయన తెలిపారు. రెవెన్యూ శాఖలో 109, ల్యాండ్ ఎక్విజేషన్ కు సంబంధించి 8, సర్వీసులు సంబంధించిన 4, సివిల్ సప్లై కి సంబంధించి 12 కేసులకు కౌంటర్లు దాఖలు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల పరిధిలో కంటెంట్ కేసులు 30 ఉన్నాయని, వాటిలో 21 కేసులకు కౌంటర్ దాఖలు చేశారని, మిగిలిన 9 కేసులకు వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని ఆయన తెలిపారు. దాఖలు చేసిన కౌంటర్లను ఏపీ ఓ ఎల్ సి ఎం ఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. హైకోర్టు సెలవుల అనంతరం ఈ కేసులపై రివ్యూ జరుగుతుందని తెలిపారు. కేసులకు సంబంధించి కౌంటర్లు, వకాల్తాలు దాఖలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కోర్టు కేసుల పై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తారని, కోర్టు కేసుల విషయంలో చర్యలు తీసుకోవాలని డి ఆర్ ఓ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఇతర శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## యోగాను పటిష్టంగా చేపడుతున్న అధికారులకు అభినందనలు

### తాండ్ర సాంబశివరావు





**బాపట్ల-నవభూమి :** యోగా విశిష్టతను తెలియ జేస్తూ యోగాంధ్ర ర్యాలీలను కూడా పటిష్టంగా చేపడుతున్న అధికారులకు అభినందనలు. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ లోని కొత్త నందాయపాలెం , నల్లమోతువారిపాలెం గ్రామాలలో జరిగిన యోగా కార్యక్రమాలలో పాల్గొని పంచాయతీ అధికారులతో కలిసి గ్రామస్తులకు యోగాపై అవగాహన కల్పిస్తూ యోగాంధ్ర ర్యాలీలను చేపట్టిన ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు , ఆంధ్ర రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా కార్యక్రమాలను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా అధికారులు అంతే పగడ్బందిగా నిర్వహించటం సంతోష దాయకం అని తెలియ జేశారు. ముఖ్యంగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కృషితో మండల స్థాయి లలోను , గ్రామ స్థాయిలలోనూ అధికారులు ప్రజలకు యోగా పై విశేషంగా అవగాహన కల్పిస్తూ, యోగ చేయటం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించి యోగాంధ్ర ర్యాలీలను కూడా చేపట్టడం అభినందనీయం అని కొనియాడారు. యోగాంధ్ర ను రాష్ట్రంలో పటిష్టంగా అమలు జరిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర ధన్యవాదాలు తెలియ. కార్యక్రమాల్లో కొత్త నందాయపాలెం సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి, సెక్రటరీలు పి వేంకటేశ్వర రావు, మురళీ రెడ్డి, టీడీపీ ఇన్చార్జి మునిపల్లె చిన్న, యూనిట్ ఇన్చార్జి మాడా శ్రీనివాసరావు, గరిగంటి శ్రీనివాసరావు, సచివలయాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేగ పంచాయితిలో భగవాన్ బిర్సా ముండా 125వ వర్ధంతికి ఘన నివాళి



**చింతూరు నవభూమి :**పేగ పంచాయతీ సూరకుంట గ్రామంలో గోటుల్ - గోండ్వాన అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో, కో ఆర్డినేటర్ సోడే శ్రీను అధ్యక్షతన భగవాన్ బిర్సా ముండా 125 వ వర్ధంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పీసా సెక్రటరీ మరియు యూత్ ప్రెసిడెంట్ సోయం అర్జున్ మాట్లాడుతూ బిర్సా ముండా యొక్క నాయకత్వం, అతి చిన్న వయసులో చేసిన గిరిజన ఉద్యమ సారథ్యన్నీ స్మరించుకున్నారు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝార?ండ్ ఆటవి ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని, 22 ఏళ్ల వయసు 1897 లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించి బ్రిటిషర్లును గడగడ లాడించిన యోధుడినీ గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆదివాసీల కోసం పోరాటం చేసిన యోధులను ఎవరు కూడా మర్చిపోకుండా వారి ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు తరాలకు ఉద్యమ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పూజారి తోడం జోగయ్య , యూత్ జాయింట్ సెక్రెటరీ తోడం సుబ్బరాజు , తోడం శ్రీవణ్య, గోరం రమేష్ , తోడం ముద్దరాజు , కట్టం శ్రీరాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.